రావు గారబిడ్డ

"**అ**స్తమానూ ఏవో వెధవరాతలు రాస్తూ యెందుకూ పనికిరాని పుస్తకాలు పట్టుకు యేడవకపోతే ఆ కాలేజీ పుస్తకాలేమైనా చదవకూడదూ?" తన స్టడీరూమ్‌లో కూర్చుని యేవో పత్రికలు తిరగేస్తున్న రావుని కూకలేశారు తండ్రి పరంధామయ్య గారు.

రావు కిమన్నా స్తి. తన గోడవే తనది కాని తండ్రికేమీ సమాధానం చెప్పలేదు

"ఈ సెప్టెంబరు ఛాన్సులోనైనా ప్యాసు కాకపోతే, నువ్వెందుకు పనికొస్తావురా ఇంక? ఇప్పటికప్పుడే మూడు ఛాన్సులయేయి! నీతోటివాళ్ళు డాక్టరీలు చదువుతున్నారు!" తిరిగి పరంధామయ్య తన మామూలుప్రకారం చదువుకుపోయాడు

"నాన్నగారూ నా చదువు సంగతి నాకు తెలుసు మీ రస్తమానూ నన్ను సాధించకండి," రావు విసుగ్గా సమాధానం చెప్పేసి చొక్కా వేసుకొని బయటకు వెళ్ళిపోయాడు

"అప్రాచ్యపు వెధవలు! ఇలాంటి వెధవలు. ఎందుకూ పనికిరారు. ఉదయంనుంచి పడుకోబోయేవరకూ యేవో రాతలు, కూతలే గాని ఒక్కసారి ఆ కాలేజి పుస్తకాలు తియ్యడు! గట్టిగా, చదవ్వేరా అని అంటే ఊళ్ళోకి షికార్లు! ఇలాంటివాళ్ళు చివరకు అడుక్కు తినటానికైనా పనికిరారు." బయటకు వెళుతున్న రావునుచూసి విసుక్కుంటూ అని, సణుక్కుంటూ లోపలికెళ్ళిపోయారు పరంధామయ్య గారు

*   *   *

"బాబూరావుగారున్నారా?" వీధి అరుగు మీద కూర్చున్న పరంధామయ్యగారిని అడిగాడు ఒక వ్యక్తి

"లేడబ్బాయీ! అలా యేదో పనిమీద వెళ్ళాడు," అంటూ ఆ వచ్చిన వ్యక్తికేసి ఆశ్చర్యంగా చూశారు పరంధామయ్యగారు.

"యెంతసేపట్లో వస్తారు?"

"యేమో—తెలియదు. ఆఁ అన్నట్టూ నీపేరు రామరాజు కదూ! ఆ కృష్ణా కాఫీ హోటల్ దగ్గర కిళ్ళీషాపు మీదేగా?"

"అవునుసార్.. అబ్బాయి గారితో కొంచం మాట్లాడేపనుండి వచ్చాను అయ్యగారు వచ్చిన తరువాత ఇలా కిళ్ళీకొట్టు కామరాజు వచ్చివెళ్ళేడని చెప్పండి," అని కామరాజు వెళ్ళిపోయాడు.

"ఈ కిళ్ళీకొట్టు కామరాజుకు మాఅబ్బాయితో పనేముంది? అదేమిటో చెప్పమంటే నాకెందుకు చెప్పలేదు? ఈ వంక యేదో సిగరట్టు కాతా పెంచేసివుంటాడు!

శ్రావణి

బాకీ వసూలుచేసుకోడం కోసం ఈ కామయ్యవచ్చాడూ అంతే కానీ సంపాదన లేదు కాతాలు పెంచెయ్యటం !"

"అయ్యగారూ! అయ్యగారూ! రావుగారు లేరండీ?"

"ఎవరూ? రామావిలాస్ ప్రొప్రయిటరు గోపాలయ్యగారా? ఇదేమిటండీ వేళగాని వేళొచ్చారూ?" పరంధామయ్యగారు ఆశ్చర్యంగా ప్రశ్నించారు.

ఇటీవల రాజమండ్రిలో లలితకళా నికేతన్ వారి ఆధ్వర్యాన జరిగిన నాటక పోటీలలో ఉత్తమ నటుడుగా నిర్ణయింపబడిన శ్యామ్ సుందర్

"రావుగారితో కొంచం మాట్లాడవలసిన విశేషముందండి. వచ్చాక ఇలా గోపాలయ్యరు వచ్చివెళ్ళాడని చెప్పండి," అని గోపాలయ్యరు వెళ్ళిపోయారు.

"ఓరి వీడి సిగదరగా! పెద్దవంటూ నేనుండగా నాతో మాట్లాడవలసిన అవసరం లేదు కాబోలు వీడికి! వాడు లేడనగానే మారుమాట లేకుండా వెళ్ళిపోయాడే!" అనుకున్నారు పరంధామయ్య

"ఏమండీ రసిక్‌లాల్ గారు మీకేమాత్రం పెంచారు మావాడు?" అని అడిగేద్దామనుకున్నాడు రావుకోసం వచ్చిన బట్టలకొట్టు యజమాని లాల్జీని. కాని కొంచం తమాయించుకున్నాడు.

"రావుగారినో సారి పిలిపిస్తారా?" అన్నారు పరంధామయ్యగారితో

రావుగారిని పిలిపించడానికి నేనేమైన ఇంట్లో దాచుకున్నానా? అని లోపలనుకొని, "పనేమిటో చెప్పండి! వచ్చినతరువాత అబ్బాయితో చెప్తాను," అన్నారు పరంధామయ్య

"అది ఆయనతోనే మాట్లాడాలి సార్. వచ్చి వెళ్ళేనని చెప్పండి," అని వెళ్ళిపోయాడు.

"ఇవన్నీ తప్పకుండా బాకీలాయిస్తే. కిళ్ళీకొట్టు, కాఫీహోటల్, బట్టలకొట్టు బాగానే వున్నాయి! కాతాలు పెంచుకుని, కాని సంపాదన లేకుండా ఇంట్లో యేవో వెధవ పుస్తకాలతో యేడుస్తుంటే యెవడు తీరుస్తాడు వీడి అప్పు?...చిల్లిగవ్వ ఇవ్వను. ఈ రోజు కొట్లకి సెలవు గాబోలు. తీరిగా వసూళ్ళకోసం బయలుదేరారు," అని పళ్ళు కొరుక్కుంటూ లోపలకు వెళ్ళబోతున్న సమయంలో వీధిలో యేదో కారు ఆగి వచ్చియింది.

"అదేమిటీ! ఇంద్రమహల్ సినీమా ప్రొప్రయిటరు కాంతారావే! వీడుకూడా మనింటికే!" ఆశ్చర్యంగా చూస్తున్నాడు పరంధామయ్యగారు

"రావుగారితో కొంచం మాట్లాడాలి"

"వాడిలా బయటకు యేదో పనిమీద వెళ్ళాడండీ. కూర్చోండి కాస్సేపు. ఈపాటికి

★ రావు రాబడి ★

వస్తూనే వుంటాడు," అన్నారు మర్యాదగా పరంధామయ్యగారు.

"రాత్రి కలుసుకుంటానని చెప్పండి," అని శాంతారామ్ సెలవుతీసుకున్నాడు.

"ఇదేదో వింతగా వుందే. జానెడు లేడా సన్నాసి. వీళ్ళందరికీ వాడితోప నేమిటో! ఇదేదో ఈరోజు కనుక్కుని తీరాలి. అడుగో రానే వస్తున్నాడు; అడిగేస్తాను.

"ఆఁ...వీడెవడూ? మా అబ్బాయే అను కున్నాను. అలాగే వున్నాడు సుమా..."

"ఏ వూరండీ...ఎవరికోసం వచ్చారు?

"మాది ఈవూరేనండీ. జయలక్ష్మి మెడి కల్ హాల్ మాదేనండీ. రావుగార్ని కొంచం చూసిపోదామనీ..."

"వాడికేం రోగా లొచ్చేయి మీదగ్గర మందులు కొనడానికి?...రాత్రి ఎనిమిది గంటలకు రండి అంతా ఒక్కసారి కట్టకట్టు కొని. ఇంట్లోనే వుంటాడు," అంటూ పరంధామయ్యగారు కోపం పట్టలేక తలుపులు విడాయించుకుని లోపల కెళ్ళిపోయారు.

* * *

స్నేహితులతో కలసి మెయిన్ బజారు లోంచి వస్తున్న రావుని పిల్చాడు వివేకా హోటలు ప్రొప్రయిటరు.

"కొంచం కాఫీ తీసికొని వెళ్ళండిసార్ ఖరవా లేదు," అన్నాడు.

"ఇప్పుడు కాఫీలు సేవించడానికి డబ్బు లెవడిదగ్గరా లేవని తెలియదు కాబోలురా వీడికి" అన్నాడు ఒక స్నేహితుడు.

"బాగుందిరా డబ్బు లిచ్చేలాగుంటేవాడు మనని పిలవడం దేనికిరా?" అన్నాడు రావు.

"ఏంసార్ మామాటే మర్చిపోయారు?" కాఫీ ఫలహారా లిచ్చి ప్రారంభించాడు. ఆ ప్రొప్రయిటరు.

"ఏం మర్చిపోలేదండీ వచ్చే నెలంతా మీపనే" రావు వెంటనే సమాధానం చెప్పాడు.

"అది దాటిపోనియ్యకండి. అంతాక ఈ పాతిక రూపాయలు అడ్వాన్సుగావుంచండి" రెండు పది రూపాయల నోట్లు ఒక అయిదు రూపాయలనోటు జేబులో కుక్కాడు ఆ ప్రొప్రయిటరు.

ఇంతలో జైహింద్ కిళ్ళీషాపు నారాయణ రావుకు, స్నేహితులకు డ్రింకులిచ్చి స్పెషల్ కిళ్ళీలుకూడా కట్టించాడు.

"ఎలావుంది నారాయణా మనబిజినెస్?" రావు అడిగాడు.

"బాగానే వుందిసార్ మీ చేతి చలవ! ఈ నాలుగు కిళ్ళీలు ఇంటికి తీసుకెళ్ళండి"

"ఏమిటిరా వీరంతా స్నేహితు లెప్పు

చిత్రకారుడు కల్యాణప్రసాద్ శర్మ (విజయనగరం) మైసూరు దసరా ఉత్సవాలలో ఏర్పాటైన అఖిలభారత చిత్రకళా ప్రదర్శనంలో వీరు రచించిన "ఆలింగనము" అనే చిత్రానికి ప్రథమ బహుమతి లభించి నది.

డయ్యేరోయ్ నీకు? ఆ హోటల్ వాడు అడ్వాన్సంటూ పాతిక రూపాయలిచ్చాడు, వీడేమో కిళ్ళీ లిచ్చాడూ! ఇదంతా ఏమిటి...?"ఒక స్నేహితుడు ప్రశ్నించాడు.

"ఆఁ . యేమీ లేదు. .యేదో స్నేహం. రాత్రి ఎనిమిదిగంటలకు ఇంటికిరండి ఇంకా యెంతమంది స్నేహితులొస్తారో చూద్దురు గాని!"

"అదేమిటో చెప్పకూడదూ మాతో?"

"చెబితే కథే చెడింది" స్నేహితులంతా కూడా ఎవరిళ్ళకు వాళ్ళు వెళ్ళేరు.

* * *

"ఏంరా అబ్బాయీ నీకు బుద్ధి జ్ఞానం లేదూ? ఎన్నెళ్ళొచ్చినా ఒకటే తెలివా?"

"ఏమిటినాన్నా అది?" అన్నాడు రావు ఆశ్చర్యంగా.

"నువు చేసేమిటి? నీ ఇష్టంవచ్చినట్లు పద్దులు పెంచేస్తుంటే తీర్చేదారేమీ కనుపించక్కర లేదూ?" అన్నాడు పరంధామయ్య వళ్ళు.

"నేనేమీ పద్దులు పెంచలేదే!"

"సిగ్గులేకపోతేసరి! ... మళ్ళీ అబద్ధం కూడా ఎందుకూ? ఊళ్ళోవున్న ప్రతివాడూ నీకోసం ఎందుకు వచ్చాడు? పైగా అదేమిటో నీతోనే మాట్లాడాలని ఎందుకన్నారూ?"

"ఓహో...అదా. అంతా వుంది లెండి. భోజనశాల వాళ్ళతో ఏం దెబ్బలాడ లేదు కదా?......ఇంకొక గంటపోతే వాళ్ళంతా ఎందుకొచ్చేరో మీకే తెలుస్తుంది," అని, నిర్లక్ష్యంగా నవ్వుకుంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు రావు.

రాత్రి ఎనిమిదింపావయింది. ఒక్కొక్క రే పొద్దున మధ్యాహ్నం వచ్చినజన మంతా వచ్చారు. పైగా కొంతమంది కొత్తవాళ్ళు కూడా వచ్చారు. అందరూ చేరి కచేరీగదిలో నిండిపోయారు. పరంధామయ్యగారూ, రావు స్నేహితులూ పక్కగదిలో కూర్చుని ఆతురతగా అంతా గమనిస్తున్నారు.

"ఏరీహోటల్ వాళ్ళు ఎంతమందివచ్చేరు?" రావు ఒకనోటుపుస్తకం తీసుకున్నాడు.

"కాఫీహోటల్ వాళ్ళం నలుగురం. భోజన హోటల్ వారు ముగ్గురు."

"సరే జనవరినుండి ఏప్రిల్ వరకు మీకాఫీ హోటళ్ళు నాలుగూ, ఈ భోజనహోటళ్ళూ వరుసవారిగా వస్తాయి. ప్రతిక ఒకటికి 25 రూపాయల పొద్దున ఒక్కొక్కరూ వందరూపాయలివ్వండి."

"సినిమాహాలు ప్రొప్రయిటర్లు ఎంతమం దండీ?"

"ఇద్దరం సార్!"

"ఇద్దరూ చెరోకవందా ఇవ్వండి. రెండు నెలలు మాత్రమే కాంట్రాక్టు."

"మేము కిళ్ళీకొట్టువాళ్ళం పదిమంది వున్నాం సార్. అంతా తలాక పదికంటే ఎక్కువ ఇవ్వలేం సార్."

"మెడికల్ షాపు ఆయన, బట్టలకొట్టు ఆయన చెరొక సంవత్సరం ప్రత్యేకంగా కాంట్రాక్టు రాయించుకుని చెరొక వందా చెల్లించారు అడ్వాన్సుగా. అంద రకూ ఆయా రేట్లప్రకారం తారీకులు నిర్ణయించి తన నోటుపుస్తకంలో రాసు కున్నాడు రావు ఆరోజు రావుగారి రాబడి వెయ్యి రూపాయలు మించిపోయింది! ఇంకా తండ్రికీ స్నేహితులకూ అర్థంకావ డంలేదు విషయం. పోనీలే ఏదోవిధంగా వెయ్యిరూపాయ లొచ్చేయని తృప్తిపడ్డాడు తండ్రి.

స్నేహితులు బలవంతంచేసినా విష యాన్ని గుప్తంగానే వుంచాడు రావు.

"మీరింకా తెలుసుకోలేకపోతే, తెలు సుకోవాలసివుంటే వచ్చే ఆదివారం రండి," అన్నాడు.

* * *

ఆరోజు ఆదివారం స్నేహితులకు రావు యేం చెప్తాడో అని ఆతురతగా చూస్తు న్నారు.

ఇంతలో రావు ఒక పాతిక కథలు తెచ్చి వాళ్ళముందర పడేశాడు. వాటిలో అతను

(48-వ పేజీ చూడండి)

ఆంధ్రప్రదేశ్

(3-వ పేజీ తరువాయి)

న్నారు. రెండవ పంచవర్ష ప్రణాళిక ఆశయాలకనుగుణంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అవుతున్నదా? [illegible]మనను మనం ప్రశ్నించుకోవాలన్నారు.

మీలో లంచగొండితనం రూపుమాసిందా అని ప్రభుత్వోద్యోగులను, ప్రజలను మోసగించి అధికలాభాలు సంపాదించే ధోరణిని వదలిపెట్టారా అని వర్తకులను, మీరు అధికోత్పత్తికి కృషిచేశారా లేక వ్యాపార పంటలను ఎక్కువ చేయడానికే కృషిచేశారా అని వ్యవసాయదారులను, హక్కులకోసం పోరాడుతూ అధికోత్పత్తికి భంగం కలిగించారా అని కార్మికులను, ఇలాగే తక్కిన అన్ని వర్గాల ప్రజలను ఆయన ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌ను భూతలస్వర్గంగా నిర్మించడానికి కృషిచేద్దామని ఆయన ప్రజానీకాన్ని ప్రబోధించారు. ★

రావు రాబడి

(19-వ పేజీ తరువాయి)

రాసుకున్న లెక్కప్రకారం. ఆయా హోటళ్ళ పేర్లూ, కిళ్ళీకొట్ల పేర్లూ, సినిమాహాలు పేర్లూ మొదలగునవి సందర్భానుసారంగా ఉపయోగించబడ్డాయి. వాళ్ళంతా తెల్లపోయి చూస్తున్నారు. దీనికేనా వీళ్ళింత డబ్బిస్తుంట అని.

"మరేమిటనుకున్నావు రా పబ్లిసిటీ అంటేను! మనం కథలో ఒక హోటల్ పేరు వాడేమూ అంటే, ఆ హోటలు మర్నాడు క్రిక్కిరిసి వుండవల్సిందే! తెలుసా!" రావు గర్వంగా అన్నాడు.

రావు ఒక పేరుకెక్కిన రచయిత. గొప్ప కథానికలు వ్రాస్తాడని పేరు ప్రసిదికెక్కినవాడు. ఏపత్రికైనా అతనువ్రాసిన కథలను వెంటవెంటనే ప్రచురిస్తుంది. కొన్ని పత్రికలు రావుని కోరి వేడి కథలు వ్రాయించుకుంటాయి. పాపం రావు గొప్ప రచయితే అయినా, రచనలవలన పత్రికలద్వారా వచ్చే రాబడి ఏమీ లెక్కలోకి రావడంలేదు. కాలం మాత్రం ఖర్చవుతూంది. ఈ అదను చూచుకుని ఒకరిద్దరు వ్యాపారస్తులను మంచి చేసుకొని వాళ్ల కొట్లపేర్లు తన కథల్లో ఉపయోగించి, మంచి పబ్లిసిటీ ఇచ్చారు. ఇంక అప్పటినుంచీ ప్రతివ్యాపారస్థుడూ తమ బిజినెస్ అభివృద్ధి చేసుకోవాలంటే, రావు కథల్లో వాళ్ల షాపుపేరు వ్రాయించుకోవాలి అనే నిర్ణయానికివచ్చి అతను కోరినడబ్బు ఇస్తున్నారు. ఎక్కడో ఒకవాక్యం రాస్తాడు "జానకితో కలసి శేఖర్ వివేకాహోటల్‌లో చల్లని ఫేన్‌క్రింది కూర్చుని చక్కని కాఫీ సేవించాడు" అన్నట్లుగా అని. ఆ మర్నాటి నుంచి రావు పాఠకులద్వారా ఫలానా కాఫీ హోటలు ప్రత్యేకస్థానం ఆక్రమించుకుంటుంది. ఈ విధంగా రావు రాబడి గెజిటెడ్ ఆఫీసరు రాబడిని మించిపోయింది. ★

మీ కుటుంబమునకు ఒక చక్కని
నేషనల్-ఎక్కో రేడియో కొనిపెట్టండి!



దేశమంతటాగల లక్షలాది కుటుంబములు నేషనల్-ఎక్కో రేడియో ద్వారా పొందే సంగీతము మరియు వినోదముల క్రొత్త ప్రపంచములోని ఆనందమును మీరూ పొందండి! ధర రు. 200/- నుండి రు. 950/- వరకు దొరకుతున్న వాటిలో ఎంచుకుందుకు 12 దివ్యమైన మోడలులు ఉన్నాయి.

నేషనల్-ఎక్కో రేడియోలు మాన్‌సూనైజ్ చేయబడినవి



మోడలు: ఎ-703
'మ్యా కుమార్'-5 వాల్వులు. 3 బ్యాండులు. త్రిప్పుతూ మార్చుకోగలిగే టోన్ కంట్రోలు. చాల పెద్ద ట్యూనింగ్ స్కేలు. చాల పెద్ద క్యాబినెట్. ఎసి కరెంటుతో పని చేయును. .. రు. 325/-



మోడలు 241:
5 వాల్వులుగల ఎసి/డిసి సెట్ మరియు 4 వాల్వులుగల డ్రై బ్యాటరీ సెట్ అన్ని వేవులపై ప్రసారములను వినవచ్చును. రు. 200/-

ఏ నేషనల్-ఎక్కో వ్యాపారినైనా యీ రేడియోలను ఉచితముగా పెట్టమని వివంత్రి? ధరలలో శేరవు లేదు; ప్యాకింగు పన్నులు అదనము.

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-కలకత్తా-మద్రాసు-బెంగుళూరు-ఢిల్లీ
GRA. 3743